ChimataMusic.com
Patha Patala Parnasala

# ఈ కాలం పది కాలాలు బ్రతకాలనీ

చిత్రం: దేవుడే గెలిచాడు (1976)

పాడినవారు: సుశీల

సంగీతం: రమేష్ నాయుడు

గీత రచయిత: జాలాది రాజారావు

---

పల్లవి:

ఆ..అ ఆ ఆ..

ఈ కాలం పది కాలాలు బ్రతకాలనీ..

ఆ బ్రతుకులో నీవూ నేనూ మిగలాలనీ

చెరిసగాల భావనతో.. యుగయుగాల దీవెనతో

రేపు మాపు లాగా కలిసి ఉందాము.. కరిగిపోదాము.. కరిగిపోదాము

నాలో.. నీలో.. నాలో నీలో

నువ్వు నేనుగా మిగిలి పాడతాను.. పాడి ఆడతానూ.. ఆ.. ఆ.. ఆ..

ChimataMusic.com
Patha Patala Parnasala

ఈ కాలం పది కాలాలు బ్రతకాలనీ..

ఆ బ్రతుకులో నీవూ నేనూ మిగలాలనీ

చరణం 1:

నిన్నటిలో నిజంలాగనే రేపు తీపిగావుంటే..

ఆ తీపి గుండె రాపిడిలో ఊపిరిగా మిగిలుంటే

చావని కోరికలాగే పుడుతుంటాము..

తిరిగిపుట్టి చావకుండా బ్రతికుంటాము

ఈ కాలం పది కాలాలు బ్రతకాలనీ..

ఆ బ్రతుకులో నీవూ నేనూ మిగలాలనీ

చరణం 2:

నా జన్మకు ప్రాణం నీవై..

నీ ప్రాణికి ఆత్మను నేనై

కాలానికి ఇరుసువు నీవై.. తిరుగాడే వలయం నేనై

ఎన్ని తరాలైనా.. మరెన్ని యుగాలైనా

వీడని బంధాలై.. కావ్యపు గంధాలై

నాలో.. నీలో.. నాలో నీలో

నువ్వు నేనుగా మిగిలి పాడతాను.. పాడి ఆడతానూ.. ఆ.. ఆ.. ఆ..

ఈ కాలం పది కాలాలు బ్రతకాలనీ..

ఆ బ్రతుకులో నీవూ నేనూ మిగలాలనీ

ChimataMusic.com
Patha Patala Parnasala